GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 41 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం : అక్టోబర్-11-2024 | పేజీలు : 3

రేవంత్ కు బిసి నేతల థ్యాంక్స్

టీ మీడియా ,అక్టోబర్ 10 ,హైదరాబాద్ :లోని జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం నేతలు నేడు ఉదయం కలిశారు. తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేసారు బీసీ సంక్షేమ సంఘం నేతలు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.బీసీ సంక్షేమ సంఘం నేతలు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీహరి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, మరికొంతమంది బీసీ సంక్షేమ సంఘం నేతలు హాజరయ్యారు.

కొండా సురేఖకు డబుల్ ట్రబుల్..

-మంత్రికి మరిన్ని కోర్టు చిక్కులు

టీ మీడియా ,అక్టోబర్ 10 ,హైదరాబాద్: తెలంగాణ మంత్రి కొండా సురేఖను ఒకే టైమ్‌లో రెండు పరువు నష్టం దావా కేసులు చుట్టుముట్టాయి. అక్కినేని నాగార్జున దాఖలు చేసిన పరువునష్టం కేసులో కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది.. నాంపల్లి కోర్టు. తదుపరి విచారణను ఈ నెల 23కు కోర్టు వాయిదా వేసింది. ఈ నెల ఎనిమిదిన నాగార్జునతో పాటు సాక్షిగా వచ్చిన సుప్రియ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన కోర్టు.. మరో సాక్షి వెంకటేశ్వర్లు స్టేట్‌మెంట్‌ని ఈ రోజు నమోదు చేసింది. అనంతరం విచారణను వాయిదా వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో..అక్కినేని నాగార్జున కుటుంబాన్ని, వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. దీనిపై అక్కినేని కుటుంబం, సమంతతో పాటు రాజకీయ, సినీ ప్రముఖులు తీవ్రంగా స్పందించారు. కొండా సురేఖ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలను ఉపసంహరించు కుంటున్నట్లు ప్రకటించారు మంత్రి కొండా సురేఖ. అయితే కొండా సురేఖ కామెంట్స్‌పై నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు..అక్కినేని

నాగార్జున. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు వందకోట్లకు పరువు నష్టం దావా వేశారు..నాగార్జున.మరోవైపు ఇదే వ్యవహారంలో మాజీమంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు..తదుపరి విచారణను ఈ 14కు వాయిదా వేసింది. తన ప్రతిష్టను దెబ్బతీసేలా మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారని పిటిషన్‌లో ఆరోపించిన కేటీఆర్..మంత్రిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌ను సాక్షులుగా పేర్కొన్న కేటీఆర్.. కొండా సురేఖ మాట్లాడిన వీడియోలను కోర్టుకు సమర్పించారు. 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తాను..9ఏళ్లు మంత్రిగా తెలంగాణ రాష్ట్రానికి సేవలు అందించానని.. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి అవార్డులు, పెట్టుబడులు తెచ్చానని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. బెస్ట్ ఐటీ మినిస్టర్‌గా 2020లో అవార్డు తీసుకున్నానని.. అలాంటి తనపై రాష్ట్రమంత్రి కొండా సురేఖ నిరాధార ఆరోపణలు చేశారని కేటీఆర్ పిటిషన్‌లో పేర్కొన్నారు. తన పరువుకు తీవ్ర భంగం కలిగేలా వ్యాఖ్యలు చేసిన కొండా సురేఖపై.. బి ఎన్ ఎస్ 356సెక్షన్ కింద చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎంవో కార్యాలయానికి సీలు..

-సోఫా లోకూర్చోని సీఎం అతిషీ పాలన

టి మీడియా, అక్టోబర్ 10,ఢిల్లీ :లోని ముఖ్యమంత్రి నివాసం విషయంలో ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య వివాదం ముదిరింది. ముఖ్యమంత్రి అతిషి సీఎం నివాసాన్ని ఖాళీ చేయడంపై బీజేపీ లక్ష్యంగా ఆప్ నేతలు ఫైర్ అవుతున్నారు. నవరాత్రుల సమయంలో ఇంటి నుండి బయటకు విసిరిన మహిళా ముఖ్యమంత్రి వస్తువులను చూడండి.. ఢిల్లీ ప్రజల కోసం ఆమె అంకితభావం కూడా చూడాలంటూ సీఎం ఫోటోలను షేర్ చేస్తూ కేంద్రంపై ఫైర్ అవుతున్నారు అప్ నేతలు. బీజేపీ ఆదేశానుసారం ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసాన్ని బలవంతంగా ఖాళీ చేయించారని సీఎంఓ కార్యాలయానికి తాళం వేశారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ %ఎ% లో సీఎం అతిషికి సంబంధించిన కొన్ని చిత్రాలను షేర్ చేశారు. సీఎం నుంచి ఢిల్లీ ప్రజలు ఇచ్చిన ఇంటిని లాక్కున్నారు. కానీ, ఢిల్లీ ప్రజల కోసం పని చేయాలనే ఆమె అభిరుచిని ఎలా లాక్కుంటారని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు.నవరాత్రుల సందర్భంగా ఓ మహిళా ముఖ్యమంత్రి ఇంటి వస్తువులను ఆమె ఇంటి నుంచి బయటకు తీయడాన్ని మీరు చూస్తున్నారని, ఢిల్లీ ప్రజల కోసం ఆమె చేస్తున్న అంకితభావాన్ని కూడా చూస్తారని ఆయన అన్నారు. దీంతో పాటు మహా అష్టమి శుభాకాంక్షలు తెలిపారు. సంజయ్ సింగ్ పోస్ట్ చేసిన చిత్రాలలో, సీఎం అతిషి సోఫాలో కూర్చుని ఫైల్‌పై సంతకం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఆమె ముందు చాలా అట్ట పెట్టెలు కూడా ఉన్నాయి. అవి ముఖ్యమంత్రికి సంబంధించినవిగా ఆప్ నేతలు చెబుతున్నారు. అంతకుముందు, ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయం బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, సివిల్ లైన్స్‌లోని 6, ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లో ఉన్న ముఖ్యమంత్రి నివాసాన్ని భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం బలవంతంగా ఖాళీ చేయించారని ఆరోపించారు. ఎల్‌జీ వీకే సక్సేనా దానిని బీజేపీ నాయకుడికి కేటాయించాలను కుంటున్నారని ధ్వజమెత్తారు. చేసిన ఈ ఆరోపణ తర్వాత, ప్రభుత్వం, కార్యాలయం మధ్య వివాదం తీవ్రమైంది., ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ బంగ్లా ముఖ్యమంత్రి అధికారిక నివాసం కాదని గతంలో ఎల్‌జీ కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే ముఖ్యమంత్రి అతిశికి ఇంకా కేటాయించలేదు. అతిషి తన వస్తువులను కేటాయించకుండా అక్కడే ఉంచారు. తరువాత దానిని స్వయంగా అక్కడ నుండి ఎలా తొలగించారని ఎల్‌జీ కార్యాలయ ప్రతినిధి ప్రశ్నిస్తున్నారు. అసలు కార్యాలయం ఇవ్వకుండానే వస్తువులు ఎలా బయటకు వస్తాయంటు న్నారు. ఇదిలావుంటే, ఈ బంగ్లా యాజమాన్యం పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ వద్ద ఉంది. ఒకవేళ బంగ్లా ఖాళీగా ఉంటే, వారే దానిని స్వాధీనం చేసుకుంటారు. అక్కడ ఉంచిన వస్తువుల జాబితాను తయారు చేసిన తర్వాతే ఈ బంగ్లా కేటాయింపు జరుగుతుంది. ఆప్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎల్‌జీ కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు జాబితా సిద్ధం చేసిన వెంటనే ఈ బంగ్లాను సీఎం అతిశీకి కేటాయించనున్నారు.కాగా, దీనికి ముందు, అరవింద్ కేజ్రీవాల్ స్థానంలో ముఖ్యమంత్రి అయిన అతిషి మూడు రోజుల క్రితం సోమవారం తన వస్తువులతో ఉత్తర ఢిల్లీలోని సివిల్ లైన్స్ ప్రాంతంలో ఉన్న బంగ్లాకు వచ్చారు. ఈ బంగ్లా 9 సంవత్సరాలకు పైగా అరవింద్ కేజ్రీవాల్ వద్ద ఉంది. అతను సీఎం పదవికి రాజీనామా చేసిన తర్వాత దానిని ఖాళీ చేశారు.

చిగురిస్తున్న ఆశలు..

-సినిమా చెట్టుకు మళ్లీ ఇగుర్లు..!

టి మీడియా, అక్టోబర్ 10,కొవ్వూరు:మనిషిని ఆశ బతికిస్తుందంటారు. ఆశ లేని జీవి ఉన్నతిని సాధించటం కూడా సాధ్యం కాదు. అన్ని సుఖాలను వదులుకుని సన్యాసం స్వీకరించిన వారికి సైతం భగవంతుడిని చేరుకోవాలనే ఆశ ఉంటుంది. అందుకే మనిషి చివర వరకు ఆశను కోల్పోకూడదంటారు. కేవలం మనిషి మాత్రమే కాదు సృష్టిలో చెట్లు సైతం ఇదే స్పష్టం చేస్తుంటాయి. గాలికి ఎగురుతూ వచ్చిన ఒక బీజం కఠినమైన రాయిపై పడినా పరిమతమైన వనరులతో అది మొక్కగా మొలిచి మానుగా ఎదుగుతుంది. ఇది ఇప్పటికి సజీవ సాక్ష్యంగా మన కంటికి సినిమా చెట్టు రూపంలో కనిపిస్తున్న సత్యం.గోదారి గట్టు మీద ఉన్న సినిమా చెట్టు మళ్లీ చిగురిస్తోంది. తెలుగు సినిమా ప్రేక్షకులను అలరించిన 150 ఏళ్ల సినిమా చెట్టు మళ్లీ చిగురుస్తుందని ఆశతో కుమారదేవం వాసులు ఎంతగానో మురిసిపోతున్నారు. తమ ఊరికి అత్యంత ప్రాధాన్యత తెచ్చి పెట్టిన ఈ చెట్టు మళ్లీ చిగురుస్తుందని ఊళ్లో ఎక్కడ చూసినా జనాలు సంతోషంతో చెప్పుకుంటున్నారు. గోదావరి వరదల కారణంగా గట్టు కోతకు గురికావడంతో ఈ చెట్టు ఇటీవల కూలిపోయింది. ఈ ఘటన కేవలం కుమారదేవం ప్రజలకు మాత్రమే కాదు, తెలుగు సినీ ప్రముఖులను సైతం దిగ్భ్రాంతికి గురి చేసింది.ఎందుకంటే గోదావరితో అనుభంధం ఉన్న ప్రతి ఒక్కరికి సినిమా చెట్టుతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అనుభంధం పెనవేసుకుంది. అందుకే ఇది కేవలం ఒక నిద్ర గన్నేరు చెట్టుగా మాత్రమే కాదు సినిమా చెట్టుగా అవతరించింది. ఒక చెట్టుకు రక్షణ కావాలంటే అక్కడ అక్కడ ఒక దేవుడి విగ్రహం ఉంటే సరిపోతుంది. ఎందుకంటే సెంటిమెంట్‌తో ఎవ్వరూ ఆవిగ్రహాన్ని కదిలించారు, చెట్టును తొలగించారు. కాని ఇలాంటి వాదనలకు భిన్నంగా వెండితెర మీద ఆకుపచ్చగా విరిసిన వృక్షరాజంను కాపాడాలని అటు అధికారులు, ఇటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి.మళ్లీ చిగురిస్తే తమ ఊరికి పూర్వ వైభవం వస్తుందని గ్రామస్తులు అంతా ఆశించారు. ఎన్నో సంవత్సరాలుగా నీడను పంచిన నిద్ర గన్నేరు చెట్టు శాశ్వతంగా నిద్ర పోయిందన్న విషాద వార్త మరికొద్ది రోజుల్లోనే చెరిగిపోనుంది. ఏ గోదారి గట్టు మీద అయితే సినిమా చెట్టు ఒరిగిపోయిందో తిరిగి అక్కడే మరో వందేళ్ల పాటు బ్రతకడానికి చిగుళ్ళను తొడుక్కుంటుంది. తరతరాలకు నీడను పంచి ఊరి జనాలతో మమేకమైన ఈ చెట్టు మళ్లీ లేలేత చిగుళ్ళతో ఊపిరి పోసుకుంటుంది.ఈ సినిమా చెట్టు బ్రతికించడానికి చేస్తున్న ప్రయోగాలలో రాజమహేంద్రవరం రోటరీ సభ్యుల కృషిని మనం కొనియాడాలి. రోటరీ సభ్యులు చెట్టు మానులను కట్ చేసి రసాయన ప్రక్రియ ద్వారా ఈ చెట్టుకు మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామని చెప్పారు. ఈ రసాయన ప్రక్రియకు 50 రోజుల సమయం పడుతుందని తొలుత అందరూ భావించారు. అయితే కేవలం 30 రోజుల్లోనే చెట్టుపై చిన్న చిన్న చిగురులు కనిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే వస్తున్న లేత లేత పిలకలను చూసి ప్రకృతి ప్రేమికులు పరవశిస్తున్నారు. ఎన్నో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకున్న ఈ చెట్టు, 150 సినిమాలకు వేదికైన ఈ మహావృక్షం కూలగానే ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో ఉన్నవారు సైతం విలవిల్లాడిపోయారు. ప్రస్తుతం ఇది వివిధ చికిత్సల ఫలితంగా పునర్జీవం పోసుకుంటుంది.తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవంలోని ఈ సినిమా చెట్టు వేరు నుండి రెండుగా చీలిపోయి గత ఆగస్టు నెలలో గోదావరిలోకి పడిపోయింది. రాజమహేంద్రవరం రోటరీ క్లబ్ ఆఫ్ ఐకాన్స్ వారు తక్షణమే స్పందించి చెట్టు పడిపోయిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వెనువెంటనే ఆ చెట్టు బతికేందుకు వీలుగా తగిన చర్యలు చేపట్టారు. అనంతరం చెట్టు వేర్లు, కొమ్మలు కత్తిరించే ప్రక్రియ ప్రారంభించారు. చెట్టుకు సంబంధించి వివిధ ప్రదేశాలలో పలు రసాయన మిశ్రమాలను అద్దారు. అవి పూసిన తరువాత గాలి, ధూళి తగలకుండా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం కాండం కొమ్మల భాగాల్లో ఆకుపచ్చని ఆకులతో పచ్చని చిగుళ్ళు ఏర్పడ్డాయి. మరో నెల రోజుల్లో సినిమా చెట్టు యేపుగా పెరిగే పరిస్థితి అయితే నెలకొంది.చెట్టు గోదావరి గట్టును చేర్చి ఉండటం, ఆ ప్రదేశం కొద్దికొద్దిగా కోతకు గురవడం, ఇటీవల కురిసిన వరుస వర్షాలతో పనులకు తీవ్ర ఆటంకం కలిగినా రోటరీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి చెట్టుకు అవసరమైన రసాయనాలు అందించడంలో ప్రతిభ కనబరిచారు. వాతావరణం అనుకూలిస్తే వచ్చే అక్టోబర్ నాటికి పదిమంది కూర్చుని చెట్టు కింద సేదతిరే పరిస్థితి వస్తుందని రోటరీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వాటా..

-తెలంగాణ, ఏపీకి ఎంత అంటే..?

టీ మీడియా ,అక్టోబర్ 10 ,ఢిల్లీ :కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు వాటా నిధులను విడుదల చేసింది. రూ.1,78,173కోట్ల పన్ను వాటాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నది. నిధులు రాష్ట్రాల అభివృద్ధి, మూల ధన వ్యయానికి ఊతమిస్తాయని కేంద్రం భావిస్తున్నది. కేంద్రం ముందస్తు వాటా రూ.89,086.50కోట్లతో కలిపి రూ.1,78,173కోట్లు విడుదల చేసినట్లు ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిసింది. తెలంగాణకు పన్నుల వాటా రూపంలో రూ.3,745కోట్ల దక్కనున్నాయి. ఇక ఏపీకి రూ.7,211 కోట్లు విడుదలయ్యాయి. అయితే, అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌కు రూ.31,962 కోట్ల మేరకు కేంద్రం పన్నుల్లో వాటాను కేటాయించింది. ఆ తర్వాత బిహార్‌కు రూ.17,921 కోట్లు, మధ్యప్రదేశ్‌కు రూ.13,987 కోట్లు, మహారాష్ట్రకు రూ.11,255 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు రూ.13,404 కోట్లు, రాజస్థాన్ కు రూ.10,737 కోట్లు, ఒడిశాకు రూ.8,068 కోట్లు వాటా దక్కింది.

రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు..

-వర్లి శ్మశాన వాటికలో ముగిసిన అంత్యక్రియలు

టీ మీడియా ,అక్టోబర్ 10 ,ముంబై :టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు ముగిశాయి. ముంబైలోని వర్లి శ్మశాన వాటికలో మహారాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించింది .కేంద్రం తరఫున హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు.రతన్ టాటా ముంబైలోని బ్రీచ్ కాండీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఆయన భౌతిక కాయాన్ని ప్రముఖులు, అభిమానుల సందర్శనార్థం ముంబైలోని నారిమన్ పాయింట్లో ఉన్న నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఉంచారు. సినీ, రాజకీయ, వ్యాపార దిగ్గజాలు రతన్ టాటాకు కడసారి నివాళులర్పించారు. సాయంత్రం 4 గంటలకు రతన్ టాటా భౌతిక కాయాన్ని ఎన్‌సీపీఏ నుంచి అంతిమ యాత్రగా వర్లి శ్మశాన వాటికకు తీసుకెళ్లారు. అక్కడ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. పలువురు ప్రముఖులు ఈ అంత్యక్రియల్లో పాల్గొని రతన్ టాటాకు కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు.

కాశ్మీర్‌లో అధికారపక్షం.. జమ్ములో ప్రతిపక్షం.

-మంత్రివర్గంలో సమతుల్యత ఎలా సాధ్యం?

టీ మీడియా ,అక్టోబర్ 10 ,ఢిల్లీ :ఎన్నికల్లో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఒక సవాల్.. ఆ తర్వాత ఏర్పాటు చేసే మంత్రివర్గంలో ఆ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం మరో సవాల్. ప్రాంతాలవారిగా ప్రజలు భిన్నమైన తీర్పునిస్తే ఒక ప్రాంతానికి అసలు ప్రాతినిధ్యమే లేకుండా పోతుంది. ఉదాహరణకు తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణనే తీసుకుంటే.. హైదరాబాద్ నగరం, పరిసర ప్రాంతాల్లో అధికారపార్టీకి సీట్లు రాలేదు. ప్రస్తుత కేబినెట్‌లో రాజధాని ప్రాంతం నుంచి ఏ ఒక్కరికీ ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ప్రతిరాష్ట్రంలో అటూఇటుగా ఇలాంటి పరిస్థితి సహజమే. అలాంటప్పుడు శాసనసభతో పాటు శాసన మండలి ఉన్న రాష్ట్రాల్లో ఆ ప్రాంతానికి చెందిన నేతను మంత్రివర్గంలోకి తీసుకుని సమతుల్యత సాధించే ప్రయత్నం చేస్తుంటారు. కానీ ఇప్పుడు కొత్తగా ఏర్పడబోయే జమ్ము-కాశ్మీర్ అసెంబ్లీలో ఓ ప్రాంతానికి పూర్తిగా ప్రాతినిధ్యమే లేకుండా పోతుంది.

సుందరీకరణ పేరుతో...

పేదల ఇళ్లు కూల్చడం సరికాదు

-బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

టీ మీడియా, అక్టోబరు 10, హైదరాబాద్ : ప్రతిపక్షాలు ఎన్ని ఆటంకాలు సృష్టించినా మూసీ ప్రక్షాళనపై వెనక్కి తగ్గేదే లేదంటోంది..తెలంగాణ ప్రభుత్వం. అటు విపక్ష బీజేపీ మాత్రం..ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామంటోంది. ఈ మేరకు ప్రత్యేక అజెండాతో ముందుకు వెళు న్నారు..కమలం పార్టీ నేతలు. లక్షన్నర కోట్ల రూపాయల వ్యయంతో హైదరాబాద్‌లో మూసీ సుందరీకరణ చేపట్టింది..తెలంగాణ ప్రభుత్వం. ప్రాజెక్టులో భాగంగా మూసీ నది పరివాహక ప్రాంత వాసుల నిర్మాణాలను తొలగిస్తున్నారు అధికారులు. అయితే పేదల నివాసాల తొలగింపును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది..బీజేపీ. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంతాలకు చెందిన 8 జిల్లాల అధ్యక్షులతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి భేటీ అయ్యారు. మూసీ ప్రక్షాళన, హైడ్రా, ఆర్ఆర్ఆర్‌పై నేతలతో చర్చించారు.మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చడం సరికాదన్న కిషన్‌రెడ్డి.. పేదలను ఒప్పించి మాత్రమే ఖాళీ చేయించాలని, బలవంతంగా వారిని తరలించడం సరికాదన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ముందుగా కమర్షియల్ నిర్మాణాలను మాత్రమే కూల్చాలని ప్రభుత్వానికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంతో వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడిందన్నారు. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరూ భయపడాల్సిన పనిలేదని, నిర్వాసితులకు అండగా కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నామన్నారు. శుక్రవారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించాలని నిర్ణయించుకున్నారు..కిషన్‌రెడ్డి. మూసీ సుందరీకరణ ప్రాజెక్టుతో తమ ఇళ్లు, దుకాణాలు కోల్పోయి నిర్వాసితులుగా మారుతున్న బాధిత ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకోనున్నారు. నగరంలోని లంగర్‌హౌజ్, కార్వాన్ ఏరియాల్లో కిషన్‌రెడ్డి పర్యటన కొనసాగుతుంది పార్టీ నేతలు చెబుతున్నారు. మరోవైపు హైడ్రాపై కూడా ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది..తెలంగాణ బీజేపీ. ఈ మేరకు ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డికి లేఖరాసిన కిషన్‌రెడ్డి..నిర్మాణాలకు ప్రభుత్వాలే అనుమతులిచ్చి ఇప్పుడు అక్రమం అంటే ఎలా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు వెళ్తె.. పేద, మధ్య తరగతి ప్రజలు ఏమైపోవాలన్నారు. కూల్చివేతలకు ముందు బాధితులతో ప్రభుత్వం చర్చించాలని లేఖలో డిమాండ్ చేశారు కిషన్‌రెడ్డి.

ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికను రద్దు

- కేరళ అసెంబ్లీ తీర్మానం

టీ మీడియా ,అక్టోబర్ 10 ,తిరువనంతపురం: దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు'ప్రణాళికను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కేరళ కోరింది. ఈ ప్రతిపాదన అప్రజాస్వామ్యమని ఆరోపించింది. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. కేరళ అసెంబ్లీ ఈ మేరకు గురువారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. కేరళ సీఎం పినరయి విజయన్ తరపున ఆ రాష్ట్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ఎంబీ రాజేష్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదన దేశంలోని సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. 'ఈ ప్రతిపాదన అప్రజాస్వామికం. దేశంలోని సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వైవిధ్యాలను దెబ్బతీసే ప్రయత్నం. ఖర్చులను తగ్గించడానికి, సులభతరమైన పాలనను నిర్ధారించడానికి సులభమైన మార్గాలున్నాయి. రాజ్యాంగంలోని ప్రధానమైన సమాఖ్య నిర్మాణాన్ని నాశనం చేయడం, ప్రజల హక్కులను సవాలు చేయడం, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక స్వపరిపాలన హక్కులను అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదన ఉంది' అని అన్నారు.కాగా, 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదన అధికార కేంద్రీకరణకు దారితీస్తుందని మంత్రి ఎంబీ రాజేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో కేంద్రీకృత, ఏకీకృత పరిపాలనా వ్యవస్థను అమలు చేయడానికి బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఎజెండాలో ఇది ఒక భాగమని ఆయన ఆరోపించారు. మరోవైపు కేరళ అసెంబ్లీలో బీజేపీకి ఒక్క శాసనసభ్యులైనా లేరు. అలాగే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదనకు వ్యతిరేకంగా తీర్మానం చేసిన మొదటి రాష్ట్ర అసెంబ్లీగా కేరళ నిలిచింది.

వ్యాపార దిగ్గజానికి తెలుగు కుర్రోడే బెస్ట్ ఫ్రెండ్

-మూగజీవాల సంరక్షణతో మొదలైన పరిచయం

-ఆటోమొబైల్ డిజైన్ ఇంజినీర్‌గా ఉద్యోగంలోకి

టీ మీడియా ,అక్టోబర్ 10 ,ముంబై :ఈ దేశం- ఒక నేషనల్ ఐకాన్‌ని కోల్పోయింది. రతన్ టాటా మన మధ్య లేరన్న విషయం.. కలచివేస్తోంది.. గొప్ప వ్యాపారవేత్త.. అంతకుమించిన మహా మనిషి.. మానవతావాది.. వ్యాపారానికి, విలువలు జోడించిన వ్యక్తి.. దిగ్గజ కార్పొరేట్లకు అందనంత ఎత్తులో ఉండే వ్యక్తి రతన్ టాటా. మనదేశంలో చూస్తున్న స్టార్టప్ విప్లవానికి ఆయన ప్రేరణగా నిలిచే వ్యక్తి. అలాంటి వ్యక్తికి ఈ దేశం నివాళులు అర్పిస్తోంది.. వాస్తవానికి రతన్ టాటా తన దశాబ్దాల వ్యాపార జీవితంలో ఎంతో మందితో స్నేహం చేశారు.. ఇంకా చాలా మంది ఉద్యోగులతో సన్నిహితంగా ఉండటం.. వారిపై అభిమానం చూపడం ఇవన్నీ చూసే ఉంటాం.. కానీ.. రతన్ టాటాకు ఒకే ఒక బెస్ట్ ఫ్రెండ్ ఉన్నాడు. అతను తెలుగు వ్యక్తే.. అతనే శంతను నాయుడు.. రతన్‌టాటాకు అందరూ ఒక ఎత్తయితే.. శంతను నాయుడు ఒక ఎత్తు.. శంతను నాయుడు అంటే ఆయనేదో పెద్ద వయస్కుడు కాదు, బడా పారిశ్రామిక వేత్త కాదు. ఓ 31 ఏళ్ల యువకుడు. రతన్ టాటా ఈ యంగ్‌టర్క్‌ను తన కొడుకుగా ట్రీట్ చేస్తుంటారు. టాటా కుటుంబంతో అతనికి ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ.. రతన్ టాటాకు అత్యంత సన్నిహితంగా ఉండే వ్యక్తిగా వార్తల్లోకెక్కాడు. మహారాష్ట్రలోని పూణేలో 1993లో పుట్టిన శంతను నాయుడు తల్లిదండ్రులు మాత్రం తెలుగు వారే.. మహారాష్ట్రలో స్థిరపడ్డారు. అయితే.. శంతను నాయుడు 2022లో టాటా ఎలాక్సీలో- ఆటోమొబైల్ డిజైన్ ఇంజినీర్‌గా ఉద్యోగంలో చేరారు. రతన్ టాటాకు క్లోజ్ ఫ్రెండ్ అయ్యారు. ఆయన అసిస్టెంట్‌గా మారారు. వీళ్లిద్దరూ ఫ్రెండ్స్‌లా ఉంటారు.. తెలియని విషయాల గురించి మాట్లాడుకుంటారు.. జంతు ప్రేమికులైన వీరు.. అనతి కాలంలోనే స్నేహితులుగా.. సొంత కుటుంబ సభ్యుల్లా మారారు. అయితే 86 ఏళ్ల రతన్ టాటా.. 31 ఏళ్ల శంతను నాయుడు ఎలా ఫ్రెండ్స్ అయ్యారు. వారి మధ్య సంబంధం ఎలా ఏర్పడింది.? అతను సహాయకుడిగా ఎలా మారాడు.. రతన్ టాటా ఆ యువకుడు స్థాపించిన కంపెనీలో పెట్టుబడి పెట్టడం.. ఈ విషయాలన్నీ ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి..

. కుర్రోడు ఎలా సహాయకుడిగా మారాడంటే..

సామాజిక కార్యకర్తగా, జంతు ప్రేమికుడిగా, రచయితగా, యువ పారిశ్రామికవేత్తగా సమాజంలో మార్పు తీసుకురావడానికి శంతను నాయుడు కృషి చేశారు. ఈ గుణగణాలే శంతను నాయుడిని రతన్ టాటాకు అత్యంత సన్నిహిత వ్యక్తిగా మారేలా చేశాయి.. మూగజీవాల సంరక్షణతో మొదలైన వీరిద్దరి పరిచయం తర్వాత స్నేహంగా వారింది. అనంతరం సేవా కార్యక్రమాల గురించి తరచూ చర్చించుకునేవారు. 2014లో పూణే విశ్వవిద్యాలయం నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ పట్టభద్రుడైన శాంతాను నాయుడు.. బిజినెస్ రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నాడు. జంతు ప్రేమికుడైన శంతను నాయుడు సామాజిక సేవ కోసం మోటోపౌస్ అనే పేరుతో ఒక సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ వీధి కుక్కలకు సహాయం చేస్తూ ఉంటుంది. ఒకరోజు శాంతాను నాయుడు ఆఫీసు నుంచి ఇంటికి వస్తున్న క్రమంలో.. ఓ కుక్క రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం చూశాడు. ఆ సంఘటన అతన్ని ఎంతగానో కలచివేసింది. మరోసారి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా స్నేహితులతో కలిసి రంగురంగుల రేడియం బెల్ట్‌లను రూపొందించాడు. దీనికోసం విరాళాలు సేకరించాడు. ఈ బెల్ట్ ధరించిన కుక్క రోడ్డు మీదికి వెళ్లినప్పుడు బెల్టులోని రంగులు వాహనాల హెడ్‌లైట్స్‌కు మెరిసి పోతాయి. దీంతో వాహనదారులు నెమ్మది కావడమో, బండిని ఆపేయడమో చేస్తారనేది శాంతాను ఆలోచన. ఈ క్రమంలో వాహనాల డ్రైవర్లకు కూడా మూగజీవాలపై అవగాహన కల్పించాడు. అయితే.. చాలామంది మూగ జీవాలకు అలాంటి బెల్టులు కావాలని కోరడంతో.. శంతను తండ్రి సలహా మేరకు నిధుల కోసం టాటా ఇండస్ట్రీస్‌కు లేఖ రాశాడు. దీంతో ఈ విషయం రతన్ టాటా దృష్టికెళ్లింది.. ఆ తర్వాత ముంబైకి రావాలంటూ ఆహ్వానం పంపారు. శంతనుతో మాట్లాడిన రతన్ టాటా.. వెంటనే ఈ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వడానికి ఒప్పుకొన్నారు. అలా శంతాను నాయుడు 'మోటోపాస్' సంస్థ ముందుకుసాగింది.. అంతేకాకుండా ఇన్వెస్టర్స్, బిజినెస్ స్థాపించే వారు.. ఆంత్రపెన్యూర్స్ కోసం 'ఆన్ యువర్ స్పార్స్' అనే కౌన్సెలింగ్ ప్లాట్‌ఫామ్, అలాగే యువతకు ఉపాధి కల్పించడం కోసం 'గుడ్‌ఫెలోస్' అనే స్టార్టప్ సంస్థను ప్రారంభించారు. వీటిలో సైతం టాటా గ్రూప్ భారీగా పెట్టుబడులు పెట్టింది.. అంతేకాకుండా.. జంతువుల కోసం ఓ ఆసుపత్రిని సైతం ప్రారంభించింది టాటా గ్రూప్.. ప్రస్తుతం టాటా ట్రస్ట్‌లోని ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్మాల్ యానిమల్ హాస్పిటల్ డైరెక్టర్ కూడా శంతను నాయుడే ఉన్నారు..తొలుత ఆయన సంస్థలో పెట్టుబడి పెట్టడం.. అచ్చం తనలానే పెట్ లవర్ అయిన శంతనును రతన్ టాటా అక్కున చేర్చుకున్నారు%%% అతన్ని పిలిచి పలు విషయాలను ముచ్చటించేవారు.. అలాగా.. సోషల్ మీడియా వినియోగం.. జంతువుల రక్షణ, పలు సేవా కార్యక్రమాల గురించి తరచూ మాట్లాడుకునేవారు. ఆ తర్వాత ఈ ఫ్రెండ్‌షిప్ ఎంతవరకూ వెళ్లిందంటే.. మేనేజర్‌గా చేరాలంటూ రతన్ టాటా శంతనును కోరే వరకు వెళ్లింది.. శంతను టాటా గ్రూప్ లోనే అప్రెంటింస్ చేసి.. ఆయన ట్రస్ట్‌లోనే శంతను ను మేనేజర్‌గా నియమితులయ్యారు. ఇలా అనతి కాలంలోనే.. టాటా ట్రస్టు ఛైర్మన్‌గా ఉన్న రతన్ టాటాకు మేనేజర్‌గా 2018లో చేరారు శంతను నాయుడు.. శంతను నాయుడు %-% రతన్ టాటా పదేళ్ల స్నేహ ప్రయాణంలో.. వారిద్దరూ ఒకరి భుజాలపై ఒకరు చేతులు వేసుకుని.. సంభాషించుకోవడం వరకు వెళ్లింది.. ఇలా రతన్ టాటాతో తనకు ఉన్న స్నేహం గురించి శంతను నాయుడు.. "ఐ కేమ్ అపాన్ ఎ లైట్‌హౌస్" అనే పుస్తకంలో సవివరంగా వెల్లడించారు..

ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

తెలంగాణ సాంస్కృతికి నిలువెత్తు నిదర్శనం

బతుకమ్మ పండుగ

టీ మీడియా, అక్టోబర్ 10, ముదిగొండ: మండల పరిధిలోని కమలాపురం గ్రామపంచాయతీ అయ్యగారి పల్లి గ్రామంలో గురువారం సద్దుల బతుకమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించారు.ఆ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మహిళలు,ఆడపడుచులు, చిన్నారులు రంగు రంగుల పువ్వులు తో బతుకమ్మ ను తయారు చేసి ప్రత్యేక పూజలు చేసి ఆట పాటలతో కోలాటాలతో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అంతా ఒక్క చోట చేరి బతుకమ్మ పండుగ ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు వితరణ నిర్వహించి బతుకమ్మల ను నిమజ్జనం చేశారు.

చెట్టును ఢీకొట్టిన కారు..

-భారీగా చెలరేగిన మంటలు

టీ మీడియా, అక్టోబర్ 10, నారాయణపేట : కారు చెట్టునుఢీకొట్టగా భారీగా మంటలు ఎగిసిపడ్డ సంఘటన నారాయణపేట జిల్లామాగనూరు మండల కేంద్రంలోని రోడ్డు క్యాంపు సమీపంలో గురువారం ఉదయం నాలుగు గంటల సమయంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేట నుంచి మంత్రాలయంకు బయలుదేరిన కారు మాగనూరు మండల కేంద్రంలోని రోడ్డు క్యాంపు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి చెట్టును ఢీకొట్టడంతో కారులో వేగంగా మంటలు వ్యాప్తి చెందాయి.అదృష్టవశాత్తు కార్ డోర్లు సకాలంలో ఓపెన్ కావడంతో అందులో పయనిస్తున్న కుటుంబ సభ్యులు బయట పడి ప్రాణాలు దక్కించుకున్నారు. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలానికిచేరుకొని మంటలను ఆర్పేశారు. ప్రమాదం జరిగినప్పుడు కారులో నలుగురు చిన్నారులు, ముగ్గురు పెద్దవారు ఉన్నట్టు తెలిసింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

టీ మీడియా, అక్టోబర్ 10, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలో నాగవరం 11వ వార్డులో మరణించిన నగరాల కురుమయ్య కుటుంబానికి 5000 /- రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి . స్థానిక కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు అందరు కలిసి మరణించిన నగరాల కురుమయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. అనంతరం వనపర్తి పట్టణంలో రాజనగరం 12 వ వార్డుకు చెందిన మాల పోషన్న మరణించడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు గుడి వెంకటయ్య, బండి రాజు , ఆటో కురుమూర్తి, అభిషేక్, రామకృష్ణ, జర్నీ రాములు , మాల మన్యం, భాస్కర్ సత్యం అందరు కలిసి మరణించిన మాల పోషన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

టీ మీడియా ,అక్టోబర్ 10 ,మక్తల్ :మక్తల్ చెరువు సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బోండల్ కుంట గ్రామానికి చెందిన ప్రవీణ్ రక్త గాయాలతో స్పృహ తప్పి పడి ఉన్నారు. హైదరాబాద్ నుండి మక్తల్ కు వస్తున్నా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విషయాన్నీ గమనించి రక్త గాయాలతో స్పృహ తప్పి పడి ఉన్న వ్యక్తిని తన వాహనంలో ఎక్కించుకొని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్సలను నిర్వహించాలని వైద్యులను ఆదేశించారు. ప్రతినిత్యం ప్రజాసేవలో మమేకమై ముందుకు సాగుతున్న మన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ మానవత్వం చాటుకుంటున్నారు.

దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

టీ మీడియా, అక్టోబర్ 10, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం కురువ గేరి శివాలయంలో ప్రతిరోజు అభిషేకం,కుంకుమార్చనలతో ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతున్న జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు దుర్గామాత అవతారంలో దర్శనమిచ్చారు. దుర్గామాతను దర్శించుకుని అమ్మరికి ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజలంతా చల్లగా ఉండాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎమ్మెల్యే మెగా రెడ్డి , సాయి చరణ్ రెడ్డి , ఆగారం ప్రకాష్ , నాయకులు దుర్గ భవాని మాత నిర్వాహకులు కాగితాల మధు,నవీన్,రాజు, దీపక్, కేశవులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతు సంఘం జోన్ కమిటీ ఏర్పాటు

టీ మీడియా ,అక్టోబర్ 10 ,ఆత్మకూరు:కృష్ణవేణి చెరుకు సంఘం ఆత్మకూరు జోన్ కమిటీ ఏర్పాటు చేయడానికి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వాసారెడ్డి ఆంజనేయులు సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, మరి జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి సంజీవరెడ్డి చంద్రసేనారెడ్డి ఇతరులు విచ్చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో ఆత్మకూర్ జోన్ కంపెనీ కొత్త కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి రవి ఉపాధ్యక్షులుగా నాగేంద్ర ం మాసం ప్రధాన కార్యదర్శిగా అరుణ్ కుమార్ సహాయ కార్యదర్శిగా నాగరాజు శ్రీనివాసులు కోశాధికారిగా నల్లారెడ్డి సలహాదారులుగా టి స్వామి రంగారెడ్డి కృష్ణయ్య గౌడ్ కమిటీ సభ్యులుగా నరసింహ రాజేందర్ గౌడ్ జి శ్రీకాంత్ గోవర్ధన్ వెంకట్ రెడ్డి శ్రీకాంత్అలీలను ఎన్నుకున్నారు.

బస్సు నడిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

టీ మీడియా, అక్టోబర్ 10, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండలం సల్కెలాపురం గ్రామానికి నూతనంగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సును వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం నడుపుకుంటూ గ్రామానికి వెళ్లారు. ఖిల్లా ఘనపురం నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు గ్రామీణ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని ఖిల్లా ఘనపురం మండల ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వనపర్తి ఆర్టీసీ డిపో నుంచి ఖిల్లా ఘణపురం సల్కెలాపూర్ మీదుగా హైదరాబాద్ కు బస్సు సర్వీసును ఏర్పాటు చేయించారు. గురువారం బస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తానే స్వయంగా బస్సు నడిపారు.ఎమ్మెల్యేని స్వయంగా బస్సు నడుపుతున్నాడని తెలుసుకున్న ప్రజలు ఎమ్మెల్యే బస్సు నడపడానికి చూసి ఆశ్చర్యొక్తుయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని గ్రామీణ ప్రజలకు రవాణా వ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

లావోస్ చేరుకున్న ప్రధాని మోడీ

టీ మీడియా ,అక్టోబర్ 10 ,న్యూఢిల్లీ : రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ లావోస్ చేరుకున్నారు. లావోస్ ప్రధాని సోనెక్స్ సిఫాండోన్ ఆహ్వానం మేరకు మేరకు లావోస్ చేరుకున్న ప్రధాని రెండు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఆసియాన్- ఇండియా సమ్మిట్, తూర్పు ఆసియా సదస్సుల్లో ప్రపంచ నేతలతో చర్చల కోసం ఎదురుచూస్తున్నానని ప్రధాని గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో పురోగతిని సమీక్షించడానికి, సహకారం భవిష్యత్తు దిశను రూపొందించడానికి ఆసియన్ నేతలతో చర్చిస్తాననిప్రధాని మోడీ పేర్కొన్నారు.

అనుమతి లేకుండా జూరాల ఎడమకాలవ మట్టి తరలింపు

టీ మీడియా, అక్టోబర్ 10, ఆత్మకూర్:అక్రమంగా జూరాల ఎడమ కాలువలో మట్టి తవ్వి తీసుకుపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు. తాసిల్దార్ అనుమతి లేకుండా ఈ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ నుండి అక్రమంగా మండల పరిధిలోని బాలకృష్ణపూర్ గ్రామ సమీపంలో గల వెంచర్లు లో మట్టి నీ తరలిస్తున్నారు. గత నాలుగైదు రోజుల నుండి ట్రాక్టర్లతో వందలాది ట్రిప్పులతో ఈ మట్టిని తరలిస్తున్న అడిగే దిక్కు లేదని స్థానికులు అంటున్నారు. ట్రాక్టర్ల తరలింపు పోలీసుల ఎదురుగాని జరుగుతున్నప్పటికీ పోలీసులు ఏమి అనకపోవడం వల్ల స్థానికులు ఆశ్చర్యపోతున్నారు జూరాల ప్రధాన ఎడమ కాలువ నుండి మట్టిని తరలించాలంటే స్థానిక తహసిల్దార్ అనుమతి తీసుకొని ఈ మట్టిని తరలించాలి .ఈ మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు .ఈ మట్టి తరలింపు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ముందు నుండే జరుగుతుండడం గమనించదగ్గ విషయం ,ఈ మట్టి తరలింపు చేసిన వారిపై చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దుర్గామాతకు పూజలు నిర్వహించినసింగిరెడ్డి.వాసంతి

టీ మీడియా, అక్టోబర్ 10, వనపర్తి బ్యూరో : నవరాత్రుల సందర్భంగా గురువారం సింహ యువత ఆధ్వర్యములో పాన్ గల్ రోడ్డు నెహ్రూ కమ్యూనిటీ హాలు నందు ప్రతిష్టించిన దుర్గామాత అవతార అమ్మవారిని బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల.శారద అశోక్ ఆహ్వానం మేరకు సింగిరెడ్డి.వాసంతి దర్శించుకొని ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారుఈ సందర్భంగా విజయ దశమి దసరా సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ,ఐకమత్యంగా ఉండేలా ఆశీర్వదించాలని అమ్మ వారిని కోరుకున్నారు.ఈ సందర్భంగా పూజలో కూర్చున్న దంపతులు నందిమల్ల.శారద అశోక్, అనితా తిరుపతయ్యలు వాసంతి ని ఘనంగా సన్మానించారు. అమ్మవారిని ప్రతిష్టించిన సింహ యువత సభ్యులను వాసంతి అభినందించారు.సింహ యువత కె.రవి,కార్తీక్,మహేష్, బాగ్యమ్మ, నీలమ్మ, మణెమ్మ,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికైన చవ్వా భారతి

-సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక

టీ మీడియా, అక్టోబర్ 10, వనపర్తి బ్యూరో : ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికై బుధవారం ప్రభుత్వం చేత నియామక పత్రం అందుకున్న వనపర్తి పేదింటి బిడ్డ చవ్వా భారతి కి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక.జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డు పీర్లగుట్ట దగ్గర నివసించే నక్కరఘు భారతి డిఎస్సి ఎస్జిటీ పోస్టులో సెలెక్ట్ అయ్యి తెలంగాణ ప్రభుత్వం అందించిన నియామక పత్రాన్ని స్వీకరించి త్వరలో ఉపాధ్యాయురాలు కాబోతున్నందుకు వారి ఇంటికి వెళ్లి ఆమెను ఘనంగా సత్కరించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల డీఎస్సీలో డిస్టిక్ ఏడవ రాంక్ సాధించిన భారతి కి శుభాకాంక్షలు తెలుపుతున్నామని, అలాగే వనపర్తి జిల్లాలో డీఎస్సీలో సెలెక్ట్ అయి ర్యాంకులు సాధించి నియామక పత్రాలు అందుకున్న అందరికీ ఈ సన్మానం ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర తెలుగుదేశం నాయకులు కొత్త గొల్లశంకర్, బీసీ సంఘం నాయకులు గౌనికాడి యాదయ్య, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు అశ్విని రమేష్, శివకుమార్, రమేష్, రాములు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

సతీష్ ని పరామర్శించిన ఎమ్మెల్యే

టీ మీడియా, అక్టోబర్ 10, వనపర్తి బ్యూరో : భూ సంబంధిత గొడవలలో తీవ్రంగా గాయపడిన ఖిల్లా ఘణపురం మానాజీపేట గ్రామ మాజీ సర్పంచ్ సతీష్ ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం మహబూబ్నగర్ లోని శ్రీకృష్ణ హాస్పిటల్ లో పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన గొడవకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడిన ఎమ్మెల్యే బాధితుడు సతీష్ కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండదండగా ఉంటానని ఎలాంటి ఇబ్బందిని ఎదుర్కోవాల్సిన అవసరం లేదని బాధితుడికి ఎమ్మెల్యే భరోసా కల్పించారు.అనంతరం ఇదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పర్వతాపురం తిరుపతమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే బాధితురాలికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.ఈ పరామార్శలో సోలిపురం రవీందర్ రెడ్డి ఉన్నారు.

ఎన్సీ శాసనసభాపక్షనేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవ ఎన్నిక..

టీ మీడియా ,అక్టోబర్ 10 ,శ్రీనగర్: 90 అసెంబ్లీ స్థానాలున్న జమ్మూకశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్సీ- కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. ఫలితాల్లో ఒక్క ఎన్సీనే 42 సీట్లను గెలుచుకోగా.. కాంగ్రెస్ 6 స్థానాల్లో గెలుపొందింది. ఈ క్రమంలో ఎన్‌సీ శాసనసభాపక్షనేతగా ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని ఎన్సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు. తాజాగా ఎన్సీకి నలుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు మద్దతు ప్రకటించారు. దీంతో ఎన్సీ కూటమి బలం 46 నుంచి 50కి పెరిగింది. కాంగ్రెస్ మద్దతు లేకపోయినా ఎన్సీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగే అవకాశం ఉంది. మరోవైపు.. 29 స్థానాలు గెలుచుకున్న భాజపాకు.. ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతు లభించింది.

సమగ్రాభివృద్ధే ఇందిరమ్మ రాజ్యం

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, అక్టోబరు 10, వనపర్తి బ్యూరో :వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలంలో ఎమ్మెల్యే, ఉమ్మడి మహబూబ్ నాగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి పలు కార్యక్రమాల్లో కలిసి పాల్గొన్నారు.ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతన ప్రాథమిక వ్యవసాయ, సహకార పరపతి సంఘం కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు.వెంకటాం పల్లి గ్రామంలో సాగర కమ్యూనిటీ భవనం,ఆగరం గ్రామ ప్రాథమిక పాఠశాల నూతనంగా నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు.మహిళలకు మహాలక్ష్మి పథకం రాయితి సిలిండర్ల ధ్రువపత్రాలను పంపిణీ చేసారు.దేశం గొప్ప పారిశ్రామిక, సామాజిక వేత్త రతన్ టాటా చనిపోవడం బాధకరమన్నారు.మృతి పట్ల నిమిషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోప్రజలసమగ్రాభివృద్ధేపరమావధిగాపాలననందిస్తున్నామని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో సుమారు నాలుగు లక్షల జనాభా,దాదాపు మూడు లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రైతుల సౌకార్యార్థం ఖిల్లా ఘనపురం,పెద్ద మందడి మండలలాలకు మరో వ్యవసాయం మార్కెట్ యార్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి సుముఖత చూపారని తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో వానాకాలం సంబంధించి సుమారు 2లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ని నిరవేరుస్తు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నామన్నారు. మహిళలను కోటిశ్వరూలుగా చేయాలనీ,మహిళా సంఘాలను బలోపేతం చేసే దిశగా ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన లో మహిళలను భాగస్వాములను చేసామని,ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ భాద్యత మహిళ సంఘాలకు అప్పగించామన్నారు.గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమిలేదని,కేవలం అభివృద్ధి మాటున అవినీతికి కబ్జాలకి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

నెరవేరనున్న దశాబ్దాల నాటి కల

-శరవేగంగా కొత్త రైలు మార్గం పనులు

టి మీడియా, అక్టోబర్ 10,ప్రకాశం జిల్లా :లో కొత్త రైలు మార్గం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నడికుడి నుంచి దర్శి, పొదిలి, కనిగిరి మీదుగా శ్రీకాళహస్తి వరకు సాగుతున్న కొత్త రైల్వే నిర్మాణ పనులు ప్రస్తుతం పొదిలి వరకు పూర్తయ్యాయి. పొదిలిలో నూతన రైల్వే ట్రాక్ నిర్మించి ట్రయల్ రన్‌లో భాగంగా లోకోపైలెట్ రైలును నడపడంతో పొదిలి ప్రాంతవాసులు రైలును చూసేందుకు ఆసక్తి చూపించారు. ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న కల త్వరలోనే నెరవేరబోతోందని సంతోషం వ్యక్తం చేస్తునర్నారు. నడికుడి నుంచి దర్శి, పొదిలి, కనిగిరి మీదుగా జరిగే ఈ రైల్వే ప్రాజెక్ట్ పనులకు సంబంధించి బ్రిడ్జ్, రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యే దశకు చేరుకున్నాయి. మొదటి దశలో దర్శి వరకు, రెండో దశలో పొదిలి వరకు ట్రాక్ పనులు పూర్తయ్యాయి. మూడో దశలో పొదిలి నుంచి కనిగిరి వరకు పనులు జరుగుతున్నాయి. పొదిలి మండలంలోని రాజుపాలెం, బుచ్చనపాలెం, దాసర్లపల్లి, కాటూరివారిపాలెం మీదుగా పనులు పూర్తయ్యాయి.

పొదిలి సమీపంలోని రాజుపాలెం సమీపంలో రైల్వే స్టేషన్ నిర్మిస్తున్నారు. రైల్వేస్టేషన్‌కు సంబంధించి ప్లాట్‌ఫాంలు, భవనాల నిర్మాణం కొనసాగుతున్నాయి. మరో ఏడాదిన్నరలో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నడికుడి నుంచి శ్రీకాళహస్తి వరకు కొత్త రైల్వే నిర్మాణం పనులు చేపట్టి ఇప్పటికి పదేళ్ళు దాటుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్య ప్రాజెక్టుల్లో ఈ ప్రాజెక్టు కూడా ఉంది. రైలు పట్టాల నిర్మాణం కోసం సేకరించిన భూములకు గాను చెల్లించాల్సిన పరిహారం విషయంలో కొంతమంది రైతులు కోర్టుకు వెళ్లడంతో పనుల్లో జాప్యం నెలకొంది. కోర్టుకు వెళ్ళిన రైతుల భూములను వదిలేసి మిగిలిన పనులు పూర్తి చేస్తున్నారు. రైతులతో కూడా మాట్లాడి పరిహారం సమస్యను కూడా పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. నడికుడి నుంచి దర్శి వరకు రైల్వే పనులు పూర్తి కావడంతో ప్రస్తుతం నడికుడి నుంచి దర్శి వరకు రోజుకు రెండు రైళ్ళను నడుపుతున్నారు. ఏడు నెలలుగా రాకపోకలు సాగుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా శావల్యాపురం నుంచి ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ, కురిచేడు మీదుగా దర్శి వరకు రైల్వే లైను నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం నడికుడి నుంచి దర్శి వరకు నడుపుతున్న రైళ్ళను పొదిలి వరకు కొనసాగించేలా అన్ని నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. దీంతో పొదిలి వాసులు తెగ సంబరపడిపోతున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి షాక్..

-ఏపీ కేడర్‌కు ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్

టీ మీడియా ,అక్టోబర్ 10 ,హైదరాబాద్: తెలంగాణలో కొనసాగుతున్న పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయించింది. ఈ మేరకు ఆయా అధికారులు వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆమ్రపాలి కాట, విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న రోనాల్డ్ రోస్, వాణిప్రసాద్, వాకాటి కరుణ, మల్లెల ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ.. వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపింది. అయితే, తెలంగాణ కేడర్ కావాలంటూ 11 మంది అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే, అధికారుల వినతిని కేంద్రం తిరస్కరించింది. అధికారులంతా సొంత రాష్ట్రంలో 16లోగా రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.ఐపీఎస్‌లు అంజనీ కుమార్, అభిలాష బిస్ట్, అభిషేక్ మొహంతిని కేంద్రం ఆదేశించింది. ఏపీ, తెలంగాణ కేడర్ విభజనపై కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇదిలా ఉండగా.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన అనంతరం ఆమ్రపాలి కేంద్ర సర్వీసుల నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్‌జీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్‌గా కొనసాగుతున్న సమయంలోనే జీహెచ్ఎంసీ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎంతో మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ ఆమెకే ఐదు కీలక పోస్టులను సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించారు. ఆ తర్వాత జరిగిన బదిలీల్లో మిగతా పోస్టులను నుంచి ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. తాజా కేంద్రం నిర్ణయంతో ఆమె ఏపీకి వెళ్లనున్నారు.

పండుగ పూట కార్మికులు పస్తులు

-ఎనిమిది నెలలుగా జీతాలకు ఎదురు చూపులు

టీ మీడియా, అక్టోబర్ 10, వనపర్తి బ్యూరో : వనపర్తి మున్సిపాలిటీలో తాత్కాలిక ప్రాతిపదికన విధుల్లోకి తీసుకున్నా మున్సిపల్ కార్మికులకు ఎనిమిది నెలలుగా జీతాలు అందడం లేదు.దీన్ని గురించి పలుమార్లు జిల్లా కలెక్టర్లను, సంబంధిత అధికారులను కలిసిన ఎటువంటి ఉపయోగం లేకుండాపోయింది.ప్రస్తుతం దసరా పండగ వేళనైనా జీతాలు ఇస్తారని గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్నా వారికి జీతాలు ఇవ్వకుండా అధికారులు కార్మికుల వారి కుటుంబ సభ్యుల ఉసురు పోసుకుంటున్నారు. ఒక్క నెల జీతం ఇవ్వకపోతేనే లబోదిబో అంటున్న అధికారులు ఉన్న ఈ రోజుల్లో 8 నెలలుగా ఎండనక, వాననక, రాత్రి అనక, పగలనక పనిచేసే మున్సిపల్ కార్మికుల పరిస్థితి ఎలా ఉంటుందో అధికారులు నాయకులు ఒకసారి ఆలోచించాలి. పండుగ పూట కార్మికుల ఖాళీ కడుపుతో ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. నూతన మున్సిపల్ పాలకవర్గం ఏర్పడి ఎన్ని నెలలు అవుతున్న వారిని పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు వారి గురించి మాట్లాడే చైర్మన్ గానే వైస్ చైర్మన్ గానే కౌన్సిలర్ గాని పాలకవర్గంలో లేకపోవడం మున్సిపాలిటీకై అవమానకరం.ఎనిమిది నెలలుగా జీతాలు ఇవ్వకున్నా కష్టమైన ఓర్చుకొని పని చేస్తున్నా పండగ పూట కూడా జీతాలు ఇవ్వకుండా అధికారులు కార్మికులపై కానికరం లేకుండా కర్కశత్వం ప్రదర్శిస్తున్నారు.ఏమీ తిని మేము, మా కుటుంబ సభ్యులు బ్రతకాలని.కనీసం పండగ పూట నైనా జీతాలు చేతికి వస్తాయనుకుంటే అధికారులు మా ఆశలపై నీళ్ళు చల్లారని వాపోతున్నారు.ఎనిమిది నెలల జీతాల విషయం గురించి పలుమార్లు కలెక్టర్ కి ఫిర్యాదు చేసినందుకు మున్సిపల్ అధికారులు తమపై కక్ష్యసాధింపు చర్యగా మా జీతాలు నిలిపివేశారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందించి వారిని ఆదుకోవాలని మున్సిపల్ కార్మికులు కోరుతున్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు

టీ మీడియా ,అక్టోబర్ 10 ,చిన్నచింతకుంట:చిన్న చింతకుంట మండలం దామగ్న పూర్ గ్రామం ఎర్రగట్టు వద్ద స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న %=ుదీ% శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మధ్యాహ్నం మూడు గంటలకు విచ్చేయుచున్నారు. అడిగిన వెనువెంటనే దేవరకద్ర నియోజకవర్గానికి మొదటి విడతలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, యావత్ దేవరకద్ర నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డీ మండలానికి విచ్చేస్తున్న సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనవలసిందిగా చిన్నచింతకుంట మండల అధ్యక్షులు వెంకటేష్ ఎమ్మెల్యే కోరారు.

నీతి ఆయోగ్ బృందం పర్యటన

-ప్రకృతి వ్యవసాయ పంటల పరిశీలన

టీ మీడియా ,అక్టోబర్ 10 ,ఏలూరు : రాష్ట్రంలో రెండు రోజులపాటు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు నీతి ఆయోగ్ బృందం గురువారం గురువారం ఏలూరు జిల్లాలో పర్యటించింది. నీతి ఆయోగ్ (వ్యవసాయం) సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ రమేష్‌చంద్ నేతృత్వంలో ఎనిమిది మందితో కూడిన ఈ బృందం తొలుత ఏలూరు రూరల్ మండలం వెంకటాపురంలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ విధానంలో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించింది. అదే గ్రామంలో తలారి జ్యోతి, నాగమణి, జయరాజు పొలాల్లో ప్రకృతి వ్యవసాయ విధానంలో అనుసరిస్తున్న వరి కాంపాక్ట్ బ్లాకులను సందర్శించింది. 10 మంది రైతులు మూకుమ్మడిగా 16 ఎకరాల విస్తీర్ణంలో విత్తన దశ నుండి పంట నూర్పిడి వరకు ఎలాంటి రసాయనాలు వాడకుండా పంటలు పండించిన విధానాన్ని బృందం సభ్యులు పరిశీలించి రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అంతర పంటల ద్వారా వరి సాగులో ప్రకృతి వ్యవసాయ రైతులు ఎక్కువ ఆదాయం పొందుతున్నట్లు గమనించారు. అదే గ్రామంలో మహిళా సంఘాల ప్రతినిధులతో చర్చించారు. అనంతరం వట్లూరులోని టిటిడిసి భవనంలో రైతులతో ముచ్చటించారు. అక్కడే మిచౌంగ్ తుపాన్‌ను తట్టుకుని నిలబడ్డ ప్రకృతి వ్యవసాయ వరి పంట పొలాలతోపాటు, రసాయన పొలాల దుస్థితిని తెలుపుతూ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శామ్యూల్‌ఆనంద్, సీనియర్ కన్సల్టెంట్ డివి.రాయుడు, ప్రసాద్, సీనియర్ మాటెక్ లీడ్ గోపీచంద్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు పాల్గొన్నారు.

ఒకే రాష్ట్రం.. భిన్న స్వరూపాలు

టీ మీడియా, అక్టోబర్ 10,జమ్ము-కాశ్మీర్ : ఒకనాటి జమ్ము-కాశ్మీర్ 3 భిన్న స్వరూపాల కలబోతలా ఉండేది. కాశ్మీర్ లోయ, జమ్ము ప్రాంతం, లద్దాఖ్ పీఠభూమి భౌగోళికంగానే కాదు.. సంస్కృతి, సాంప్రదాయాలు, మతం, భాష, వాతావరణం సహా అనేకరకాలుగా మూడు భిన్నత్వాలను కలిగి ఉన్నాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ము-కాశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాలను వేరు చేయగా.. ప్రస్తుతం మిగిలిన జమ్ము-కాశ్మీర్ రెండు భిన్నత్వాలకు వేదికగా నిలిచింది. తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలు కూడా అదే మాదిరిగా వచ్చాయి. అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం రాష్ట్ర జనాభాలో 68.31 శాతం మంది ముస్లింలు, 28.44 శాతం మంది హిందువులు ఉన్నారు. సిక్కులు 1.87% ఉండగా.. బౌద్ధులు, క్రైస్తవులు, జైనులు, ఇతర మతాలవారు అత్యల్ప సంఖ్యలో ఉన్నారు. రాష్ట్రంలోని 22 జిల్లాల్లో 17 జిల్లాల్లో ముస్లిం జనాభా అత్యధికంగా ఉంది. వాటిలో కాశ్మీర్ లోయ పూర్తిగా ముస్లిం మెజారిటీ ప్రాంతంగా ఉంది. జమ్ము ప్రాంతంలో హిందువులు అధిక సంఖ్యలో ఉన్నారు. రాష్ట్రంలోని 90 స్థానాల్లో కాశ్మీర్ లోయలో 47 స్థానాలుండగా.. జమ్ము ప్రాంతంలో 43 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న కాశ్మీర్ లోయలో నేషనల్ కాన్ఫరెన్స్ (%జీఖచీజ%) అత్యధిక సీట్లు గెలుపొందింది. హిందూ జనాభా ఉన్న జమ్ము ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ (%దీఖ్రూ%) స్వీప్ చేసింది. నేషనల్ కాన్ఫరెన్స్ మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ 6 సీట్లు మాత్రమే గెలుచుకుంది. వాటిలో ఒక్కటి కూడా హిందూ మెజారిటీ ప్రాంతంలో లేదు. గెలుపొందినవారిలో ఒక్కరు కూడా హిందువు లేరు. నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి గెలుపొందిన 42 సీట్లలో ఇద్దరు మాత్రమే హిందువులున్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ కు ఆనుకున్న నౌషేరా నుంచి సురీందర్ కుమార్ చౌదరి గెలుపొందగా, రాంబన్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన అర్జున్ సింగ్ రాజు నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు.

ఇలా మొత్తంగా చూస్తే.. జమ్ము ప్రాంతం పూర్తిగా ప్రతిపక్షానికి వేదికవగా.. కాశ్మీర్ లోయ, లైన్ ఆఫ్ కంట్రోల్‌కు ఆనుకున్న ప్రాంతాలు పూర్తిగా అధికారపక్షానికి అండగా నిలిచాయి. దీంతో కొత్తగా ఏర్పాటు చేసే మంత్రివర్గంలో జమ్ము ప్రాంతానికి అసలేమాత్రం ప్రాతినిధ్యం లేకుండా పోయింది. అధికార కూటమిలో గెలిచిన ఇద్దరు హిందువులకు మంత్రివర్గంలో చోటు కల్పించినా సరే.. వారు జమ్ము ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం లేదు. ఇలా మొత్తంగా మంత్రివర్గం కూర్పులో సమతుల్యత లేకుండా అయింది. ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నవారు కేవలం తమ నియోజకవర్గాన్ని మాత్రమే కాదు, ఆ చుట్టుపక్కల ప్రాంతాలు, జిల్లాలను కూడా ప్రభావితం చేయగలరు. ఆయా ప్రాంతాల ప్రజల అవసరాలు తీర్చేందుకు వారు ప్రయత్నిస్తూ ఉంటారు. తద్వారా తాము ఒక నియోజకవర్గం స్థాయి నుంచి ప్రాంతం, రాష్ట్ర స్థాయికి ఎదగాలని కూడా వారు కోరుకుంటారు. కానీ ఒక ప్రాంతం నుంచి అసలు మంత్రివర్గంలో ఏ ఒక్కరికీ చోటు లభించకపోతే? ఇప్పుడు జమ్ముకాశ్మీర్‌లో ఇదే తరహా పరిస్థితి నెలకొంది

విపక్ష ప్రాంతాలపై నిర్లక్ష్యం, నిరాదరణ

ప్రభుత్వాలను ఏర్పాటు చేసేది రాజకీయ పార్టీలే అయినప్పుడు పాలనలోనూ రాజకీయాలు సహజమే. విపక్షాలను గెలిపించిన నియోజకవర్గాలపై అధికారపక్షం చిన్నచూపు, నిర్లక్ష్యం, నిరాదరణ ఉంటాయి. "గెలిచే వరకే రాజకీయాలు, గెలిచిన తర్వాత అన్ని ప్రాంతాలు సమానమే" అన్నది నోటి మాటలకే పరిమితం తప్ప.. చేతల్లో ఏ కోశానా అమలు కాదు. ఆ ప్రాంతాలకు బడ్జెట్ కేటాయింపుల నుంచి రోడ్లు, మౌలిక వసతులు, విద్య, వైద్యం సహా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం వరకు అన్నింటా వివక్ష ఉంటుంది. పైగా ఇక్కడ రెండు ప్రాంతాలు రెండు వేర్వేరు మతాలకు, వేర్వేరు ఆకాంక్షలకు ప్రతిరూపంగా ఉన్నప్పుడు ఈ వివక్ష మరింత ఎక్కువగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

సీఎం ఢిల్లీ పర్యటనలతో నేతల్లో ఆశలు

-నామినేటెడ్ మాదిరే పార్టీ పదవులకు డిమాండ్

టీ మీడియా, అక్టోబరు 10, హైదరాబాద్ : ఢిల్లీ పర్యటనలు చూసి.. వాళ్లంతా బోలెడు ఆశలు పెట్టుకున్నారు. ఈ పండక్కి పదవుల దావత్ చేసుకుందామని ఎంతో ఆశపడ్డారు. ఇగ టైగర్‌కి టైమొచ్చిందని అనుచరుల దగ్గర గప్పాలు కొట్టారు. ఇప్పుడేమో అసలు విషయం తెలిసి.. యే రాలే.. టైగర్‌కు టైం రాలే.. అని సర్ది చెప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారట. దసరా ఎలాగూ లేదు.. దీపావళికైనా ధమాకా పేలుతుందా? లేదా? అని ఎదురుచూస్తున్నారట. ఇంతకీ ఇదంతా ఏంటసలు అనుకుంటున్నారా?

పదేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పదవుల కోసం పోటాపోటీగా ఎగబడిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు%ొ% ఇప్పుడు సేమ్ టు సేమ్ పార్టీ పదవుల కోసం కూడా అలాగే ఎదురు చూస్తున్నారు. నామినేటెడ్ పోస్టులు దక్కనివారు కనీసం అధికార పార్టీలో ఏదో ఒక పదవి దక్కకపోదా? అని ఎదురుచూస్తున్నారట. కళ్లు కాయలు కాచేలా వెయిట్ చేస్తున్నారు. ఈరోజు, రేపు అంటూ ఊరిస్తున్న కాంగ్రెస్ హైకమాండ్.. దసరా పండగ సందర్భంగా ఆ పందేరాన్ని పూర్తి చేయాలని భావించింది. దీంతో ఈ పండక్కి పదవులు దక్కించుకుని.. ఫుల్ దావత్ చేసుకుందామనుకున్నారు నేతలు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్.. ఢిల్లీ పర్యటనకు వెళ్లడంతో.. ఈ దసరాలోపు పదవులు పక్కా అనే విశ్వాసం నాయకుల్లో మరింత పెరిగింది. దసరాకు పదవుల దమాకా.. అంటూ భారీగా ప్రచారం కూడా జరిగింది. పీసీసీ కార్యవర్గంతో పాటు, మిగిలిపోయిన నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా జరిగిపోతుందంటూ.. గాంధీభవన్ సర్కిల్‌లో విస్తృత చర్చే జరిగింది. అయితే, నేతలు పెంచుకున్న ఆశలపై%ొ% నీళ్లు చల్లినట్టుగా సరికొత్త ముచ్చట తాజాగా వెలుగులోకి వచ్చింది. పండగలోపు పదవుల పందేరం ఉండేలా లేదని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఆలోపే పూర్తవుతుందనుకున్నా.. ఆ అవకాశం కనిపించట్లేదట. అలా ప్రకటన రాగానే.. ఇలా పదవీ బాధ్యతలు చేపట్టి, దసరాకు మరో దసరాను జోడించి సెలబ్రేట్ చేసుకోవాలనుకున్న నేతలు.. తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారట.పార్టీ ముఖ్యులు ఢిల్లీ వెళ్లి పిసిసి కార్యవర్గంతో పాటు నామినేటెడ్ పోస్టులు, క్యాబినెట్ విస్తరణ సహా కీలక అంశాలపై చర్చించినట్టు ప్రచారం జరిగింది. దీంతో వెరీ సూన్ పదవుల జాతర పక్కాగా ఉంటుందని అంతా అనుకున్నారు. అయితే ఢిల్లీ వెళ్లి ఖర్గే సహా అగ్రనేతలతో సమావేశమైన రేవంత్ పార్టీ పదవులపై ఎలాంటి చర్చా జరపలేదని తెలుస్తోంది. ఆ అవకాశం కూడా రాలేదట. ఎందుకంటే, జమ్ము కాశ్మీర్, హర్యానా ఎన్నికల ఫలితాలపై పార్టీ పోస్టుమార్టం చేస్తోందట. దీంతో, తెలంగాణలో పదవుల పంపకం అంశాన్ని, ఇప్పటికి పక్కనపెట్టినట్టు తెలుస్తోంది.దసరాలోపు పక్కాగా ఏదో ఒక పదవి పక్కాగా తమను వరిస్తుందని ఆశపడిన చాలా నేతలు కనీసం పండగ తర్వాతనైనా ప్రకటన ఉంటుందా లేదా అనే మీమాంసలో పడ్డారట. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే 10 నెలలవుతున్నా కష్టపడ్డ తమను గుర్తించడం లేదని వాపోతున్నారట. కనీసం దీపావళికైనా తమ కళ్లలో ఆనందపు వెలుగులు నింపేలా పదవుల ప్రక్రియ పూర్తి చేయాలని కోరుతున్నారట. ఆలస్యం చేస్తే.. నేతలు, వాళ్లను నమ్ముకున్న క్యాడరూ.. నిరుత్సాహం చెందే అవకాశం ఉందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. ఇప్పటికే నేతలందరూ పార్టీ తీరుపై ఆగ్రహంగా ఉన్నట్టు అంతర్గతంగా చర్చ జరుగుతోంది. మరి, హైకమాండ్ ఎలా వ్యవహరిస్తుందన్నదే తెలియాల్సి ఉంది.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న, స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు , విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20

T MEDIA

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తా

-అంతిరెడ్డి రాజిరెడ్డి

టీ మీడియా ,అక్టోబర్ 10 ,నిజామాబాద్: జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి కృషిచేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రథసారథి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీమంత్రి, బోధన్ ఎమ్మె ల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో కీలకంగా పని చేసిన జిల్లాలోని సీనియర్ పార్టీ నేతలను నామినేటెడ్ పదవులు వరిస్తున్నాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అంతిరెడ్డి రాజారెడ్డిని ప్రభుత్వం నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. హైదరాబాదులో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అంతిరెడ్డి రాజారెడ్డికి మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ%ొ%. గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేశానని చెప్పారు. కష్టపడి పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు తప్పకుండా ఉంటుందని అందుకు నా పదవే నిదర్శనమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమమని అన్నారు

రెండ్లగూడవాసికి ఎస్జీటీ టీచర్ ఉద్యోగం

టీ మీడియా ,అక్టోబర్ 10 ,జన్నారం: మంచిర్యాల జిల్లా జన్నారం మండలములోని రేండ్లగూడకు చెందిన చెట్పల్లి వనజ ఎస్జీటీ టీచరు ఉద్యోగం పొందింది. ఆ గ్రామానికి చెందిన రైతు చెట్పల్లి శంకరయ్య, సతవ్వ దంపతులు కుమార్తె వనజ మండలంలోని రేండ్లగూడ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటి నుంచి 7వ తరగతి, కిష్టాపూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 నుంచి 10వ తరగతి వరకు చదువుకుంది.ఇంటర్మీడియట్, డిగ్రీ మండల కేంద్రంలోని కరిమల జూనియర్ కాలేజ్ లోను, వికాస్ డిగ్రీ కళాశాలలో చదువుకుంది. నిజామాబాద్ లోని ప్రభుత్వ డైట్ కాలేజీలో డీఇడీ, కరీంనగర్ జిల్లా చొప్పదండిలోని శ్రీగిర్వాణ కాలేజీలో బీఈడీ మంచి మార్కులతో ఉత్తీర్ణురాలైంది.ఆ తర్వాత డీఎస్సీ రాసి, ఆ డీఎస్సీలో 74.60 మార్కులు పొంది, జిల్లాస్థాయిలో 85వ ర్యాంకు సాధించింది.దీంతో ఆమె ఎస్.జి.టి టీచర్ ఉద్యోగానికి ఎంపికై, టీచర్ నియామక పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆమె అందుకుంది. ఈ సందర్భంగా ఆమెను మిత్రులు, పలువురు అభినందించారు.

చైన్ స్నాచింగ్ దొంగ అరెస్టు

-2తులాల పుస్తెలు రికవరీ..

టీ మీడియా ,అక్టోబర్ 10 ,జన్నారం: ఆదిలాబాద్ జిల్లా దంతనపల్లికి చెందిన చింతకింది లావణ్య మెడలోని రెండు తులాల బంగారపు పుస్తెలతాడు దొంగలించిన చైన్స్ స్నాచర్ మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రేండ్లగూడకు చెందిన బోర్లకుంట రాజేందర్ ను గురువారం అరెస్ట్ చేసి లక్షెటిపేట కోర్టులో హాజరు పర్చినట్లు స్థానిక ఎస్సై గుండేటి రాజవర్ధన్ తెలిపారు. ఆ దొంగ నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడును, పల్సర్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకునట్లు ఆయన చెప్పారు.దంతనపల్లికి చెందిన లావణ్య భర్తతో కలిసి ఈనెల 3న మండలంలోని దేవునిగూడలో జరిగిన ఓ 21ఫస్ట్ ఫంక్షన్ కు వచ్చి వెళుతుండగా, ఆ దొంగ పల్సర్ వాహనంపై వచ్చి ఆమె మెడలోని 2 తులాల బంగారపు పుస్తెలతాడును దొంగలించాడన్నారు. లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తమ హెడ్ కానిస్టేబుల్ భూక్య తుకారాం, కానిస్టేబుల్ కొత్తూరి భాస్కర్, సురేష్ చాకచక్యంగా నిందితున్ని గుర్తించి అరెస్ట్ చేసినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఎస్.ఐని, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లను మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, లక్షెటిపేట సి.ఐ అల్లం నరేందర్ అభినందించారు.

రతన్ టాటాకు చంద్రబాబు నివాళి

టీ మీడియా ,అక్టోబర్ 10 ,ముంబై : ప్రఖ్యాత పారిశ్రామిక రతన్ టాటా పార్థివదేహాన్ని ముంబయిలోని నారిమన్ పాయింట్ వద్ద ఉన్న నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (ఎన్సీపీఏ)కి తరలించారు. ప్రముఖులు, అభిమానులు, ప్రజలు ఎన్సీపీఏలో రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో , ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కూడా రతన్ టాటా భౌతికకాయాన్ని కడసారి వీక్షించి, ఆ దిగ్గజ వ్యాపారవేత్తకు నివాళులు అర్పించారు.టాటా కుటు